## హెచ్‌సీయూ వ్యవహారంలో బిగ్ ట్విస్ట్..

# కలకలం సృష్టిస్తోన్న లేఖ

### ❑ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 31:** హెచ్‌సీయూ భూముల వేలం వేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ నిర్ణయంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో హెచ్‌సీయూ విద్యార్థుల వరుస ఆందోళనలు, ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ అధినేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాంటి వేళ.. హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ భూముల వ్యవహారంలో మరో లేఖను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సోమవారం బయటపెట్టింది. 2004లోనే ఆ భూమిని ప్రభుత్వానికి హెచ్‌సీయూ అప్పగించింది. ఆ సదరు డాక్యుమెంట్‌పై అప్పటి రిజస్ట్రార్ నరసింహులు సైతం సంతకం చేసి ఉంది. 534.28 గుంటల భూమిని నాటి ప్రభుత్వానికి నాటి రెవెన్యూ ఉన్నతాధికారులు అప్పగించారు. అయితే అందుకు ప్రతిగా గోపనపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 36లో 191 సర్వే నెంబర్ 37లో 205 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించినట్లు.. ప్రభుత్వం విడుదల చేసిన లేఖలో స్పష్టంగా ఉండడం గమనార్హం. అయితే కంచ గచ్చిబౌలిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు వేలం వేయ్యాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయిచింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా హెచ్‌సీయూ విద్యార్థులు వరుస ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో సోమవారం ఉదయం తెలంగాణ భవన్‌లోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో విద్యార్థులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి ఆందోళనకు కేటీఆర్ మద్దతు ప్రకటించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి పర్యావరణాన్ని అందిస్తున్న ఈ భూములను విక్రయించడం వల్ల తీవ్ర నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అలాగే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ భూములను వేలం వేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సూచించారు.

## అప్పుడే సీఎం రేవంత్ రెడ్డి

# కన్ను పడింది

### ❑ కేటీఆర్



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 31:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సెల్యూట్ అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఆస్తులు అమ్మి.. అప్పులు తేవడమే పనిగా పెట్టుకున్నారనంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో హెచ్‌సీయూ విద్యార్థులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో చోటు చేసుకొంటున్న పరిణామాలను కేటీఆర్‌కు వారు వివరించారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ విద్యార్థులకు ఆయన తన మద్దతు ప్రకటించారు. అనంతరం కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీలో 45 వేల ఎకరాలు అమ్ముకోబోతున్నప్పుడు.. హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాలు ఎందుకు? అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. హెచ్‌సీయూ వ్యవహారంపై కేంద్రాన్ని రాజ్యసభలో ప్రశ్నిస్తామన్నారు. అవసరమైతే.. ఈ అంశంపై కోర్టుకు వెళతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అయినా.. కేంద్రీయ విద్యాలయంపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం ఏంటంటూ రేవంత్ సర్కార్‌ను నిలదీశారు. అయితే హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క.. ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన ఇద్దరు విద్యార్థుల ఆచూకీ ఎక్కడో డీజీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్‌సీయూ వ్యవహారంపై బీజేపీ, కమ్యూనిస్టులు తమ వైఖరిని చెప్పాలని నిలదీశారు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అని ఆయనే చెప్పాడని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. హెచ్‌సీయూలో ఫుట్ బాల్ ఆడినప్పుడే రేవంత్ కన్ను భూములపై పడిందని పేర్కొన్నారు. కోర్టుకు సెలవు దినాలు చూసుకుని.. ప్రభుత్వం ఈ భూములను చదును చేస్తోందని విమర్శిచారు. హెచ్‌సీయూలో కాంగ్రెస్ చేస్తోన్న అరాచకం.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కన్పించటం లేదా? అంటూ కేటీఆర్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. గతంలో హెచ్ సీ యూకు రెండు సార్లు వచ్చిన రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడరంటూ నిలదీశారు. ముంబయి, ఛత్తీస్‌గఢ్ అడవులపై మాట్లాడే రాహుల్ గాంధీ.. హైదరాబాద్ గురించి ఎందుకు మాట్లాడరంటూ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉద్యమాన్ని మలినం చేసే మూరు?డు రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. విద్యార్థుల ఉద్యమానికి రాజకీయాలను ఆపాదించాలనుకోవటం లేదన్నారు. అందుకు రాజకీయ పార్టీగా తాము క్యాంపస్‌కు పోవటం లేదని తెలిపారు. హెచ్‌సీయూ భారతదేశానికే తలమానికమని పేర్కొన్నారు. సంబంధం లేకున్నా.. హెచ్‌సీయూ భవిష్యత్ కోసం విద్యార్థులు పోరాటం చేస్తున్నారని వివరించారు. %ఎజఖ% విద్యార్థుల తెగువ పోరాట స్ఫూర్తి గొప్పదిని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు.

వందల జేసీబీలతో ప్రభుత్వం అరాచకం సృష్టిస్తుంది ఆరోపించారు. 2,600 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో హెచ్‌సీయూ ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంక్రీటు జంగిల్ మధ్యలో పచ్చదనంతో %ఎజఖ% పశ్చిమ హైదరాబాద్‌కు ఊపిరి పోస్తోందన్నారు. అయినా పర్యావరణ పరీక్షలు చేయకుండా 400 ఎకరాలను ఎలా అమ్ముతారంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు.



నవభూమి
జిల్లా అనుబంధం
1 ఏప్రిల్ ,2025 మంగళవారం|పేజీలు:9
www.epaper.navabhoomi.in




## సెంట్రల్ యూనివర్సిటీ వద్ద

# యుద్ధ వాతావరణం

- ❑ ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మకు శవయాత్ర
- ❑ మెయిన్ గేట్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు
- ❑ పలువురు ఏబీవీపీ నాయకులు, విద్యార్థుల అరెస్టు
- ❑ విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల ఆందోళన
- ❑ ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రకటన



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 31:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద యుద్ధ వాతావరణం నెలకొంది. ఒకవైపు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు, ఇతర విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల ర్యాలీలు, నిరసనలు, ఆందోళనలు... మరోవైపు భూమిని చదువు చేసే పనులు వేగవంతం, భారీగా మోహరించిన పోలీసులు, నిరసనలు, ఆందోళనల అణచివేత... సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఒక్క ఇంచు భూమి కూడా వదిలేది లేదని విద్యార్థులు హెచ్చరిస్తుంటే మరోవైపు ఆ 400 ఎకరాలు భూమి తమదేనని ప్రభుత్వం ప్రకటించడంతో అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. వివరాలలోకి వెళితే..

రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి సర్వే నెంబర్ 25 లోని 400 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల టీజీఐఐసీకి కేటాయించింది. ఈ భూమిని అభివృద్ధి చేసి ఐటీ సంస్థలు, ఇతర అవసరాల కోసం కేటాయించడానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. రెండు రోజుల క్రితం ఈ ప్రాంతంలో జెసిబి యంత్రాలతో రాళ్లు, చెట్లు తొలగించి చదును చేయడానికి పనులు ప్రారంభించడంతో సెంట్రల్ యూనివర్సిటీ ఏబీవీపీ విద్యార్థులు అడ్డుకున్నారు. ప్రభుత్వం వెనక్కు తగ్గకుండా ఆ పనులను మరింత వేగవంతం చేయడంతో ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులతోపాటు ఇతర విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు ర్యాలీలు తీసి నిరసన తెలిపారు. రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులను అరెస్టు చేసి మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



ఏబీవీపీ నాయకుడు రోహిత్ బొందుగులపై పోలీసులు దాడి చేయడంతో దవడకు గాయమైందని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. సోమవారం ఏబీవీపీ నాయకులు, ఇతర విద్యార్థులు కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గడ్డి బొమ్మతో శవయాత్ర నిర్వహించి మెయిన్ గేట్ వద్ద దగ్ధం చేయడానికి ప్రయత్నించగా భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ వినీత్, అడిషనల్ డీసీపీ జయరామ్ హెచ్సీయు వద్దకు చేరుకుని పరిస్థితులను ఆరా తీశారు. ప్రధాన ద్వారానికి తాళం వేసి గుర్తింపు కార్డులను పరిశీలించి లోపలికి పంపించారు. పోలీస్ గో బ్యాక్ అంటూ విద్యార్థులు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు పలు ఆరోపణలు చేశారు. అయినప్పటికీ విద్యార్థులు, ఉద్యోగుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటు పోలీసుల అణచివేత అటు విద్యార్థుల ఆందోళనల మధ్య సెంట్రల్ యూనివర్సిటీలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది

## కోడి పందాలు ఆడుతున్న ఆరుగురు అరెస్టు: రు.27 ,7 సెల్ ఫోన్లు స్వాధీనం



**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందేలు ఆడుతున్న 6 ఆరుగురు ని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదుదేవరాంజల్ లోని బాల్ రెడ్డి మామిడి తోటలో కోళ్ల పందేలు ఆడుతున్న 6గురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు.27 వేల రూపాయల నగదు,15కోడి కత్తులు,7 చరవాణిలు స్వాధీనం.చేసుకోన్నారు. ఈ కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సిందం శ్రీకాంత్



**కూకట్ పల్లి, మార్చి 31, నవభూమి ప్రతినిధి:** రంజాన్ పండుగ ను పురస్కరించుకొని ముస్లిం సోదరుల కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిందం శ్రీకాంత్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హైదర్ నగర్ లో సోమవారం ఈద్ కి నమాజ్ ఈద్ ముబారక్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్ మీలాబ్ వంటి కార్యక్రమాలు మతసామరస్యానికి నిదర్శనమని, ఇది ప్రజల మధ్యలో సహోదర భవాని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినా మజీద్ కమిటీ నీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గంధం మన్యం, రూప, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ కలీం, హబీబ్, హుస్సేన్, అబ్దుల్ అమిత్, షరీఫ్ బాయ్, నరేందర్ రెడ్డి రాఘవేందర్ రామచందర్, పాల్గొన్నారు

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు

**గుండాల మార్చి 31 నవభూమి:** నెల రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు మండల కేంద్రంతో పాటు కాచనపల్లి లో సోమవారం ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలను నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద, కాచనపల్లిలో మసీదు వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు దివ్య ఖురాన్ లోని సూక్తులను వివరించారు. అనంతరం ఒకరికి ఒకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 31:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు జమలా పురం గ్రామానికి చెందిన వీరమాచినేని రామచంద్రరావు జ్ఞాపకార్థం కుమారులు బాబ్జి,వెంకటకృష్ణ,కుమార్తె వత్సలాదేవి, విజయవాడకు చెందిన కొత్తపల్లి శ్రీ సాయి కార్తీక్ యశస్విని దంపతులు,తేళ్ల దేవర పల్లి గ్రామానికి చెందిన రాయల ధనివన్ నీలిమ దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# రంజాన్ పండుగకు ప్రభుత్వ నిధులతో ఏర్పాట్లు

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- స్టాండింగ్ కమిటీ సభ్యుడు జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 31:** రంజాన్ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి సకల ఏర్పాట్లు చేసిందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్, ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని మతాల పండుగలు గొప్పగా జరుగుతున్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యత లభిస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్ మియా, మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు నగేష్ నాయక్, శివ గౌడ్, వెంకట్ రెడ్డి, మైనారిటీ నాయకులు మునఫ్ ఖాన్, హమీద్, లతీఫ్, సొహెల్, ఇమ్రాన్, హామీద, రిజ్వాన్, ఈద్గా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ త్యాగం, దానం, క్రమశిక్షణకు ప్రతీక

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 31:** రంజాన్ పండుగ సందర్భంగా పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం పలువురు ముస్లిం నాయకుల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. చందానగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ గార్డేనియాలో సీనియర్ నాయకుడు అన్వర్ షరీఫ్, చందానగర్ లోని మహమూద్ బేగ్, అక్బర్ ఖాన్, అంజద్ ఖాన్, తారానగర్ లోని హబీబ్, హఫీజ్ పేట డివిజన్ పరిధిలో అక్తర్, జమీర్, హమీద్ నివాసాలకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ వెళ్లి శుభాకాంక్షలు తెలియచేశారు. రంజాన్ పండుగ త్యాగం, దయ, సానుభూతి, క్రమశిక్షణ, దాన గుణాలకు ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్లు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, గుర్రపు రవీందర్ రావు, సీనియర్ నాయకులు జి.జనార్దన్ రెడ్డి, మిరియాల రాఘవరావు, మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎంవి ప్రసాద్, నాగరాజు, ఓ.వెంకటేష్, నరేందర్ బల్లా, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనంను విజయవంతం చేయాలి

- కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వాన పత్రిక ఆవిష్కరణ



**కూకట్‌పల్లి, మార్చి 31, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరగనున్న జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్నలు తెలిపారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి ఆరోపించారు. సోమవారం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ గోడ పత్రికను ను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు దరువు అంజన్న చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్స్, హెల్త్ కార్డ్స్, ఇంటి స్థలాలు, జర్నలిస్టుల టవర్స్ వంటి హామీలు తుంగలో తొక్కారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన ఇప్పటివరకు జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, తెలంగాణ కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సలదారులు కిషోర్ చారి, కోశాధికారి నగేష్, జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు మహేష్ చారి, కరుణ కుమార్, హేమంత్ సాగర్ పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**ఏన్కూరు, నవభూమి,మార్చి 31:** మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో చిన్నారులు పెద్దలు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం మతాలకు అతీతంగా బంధువులను స్నేహితులను ఇళ్లకు పిలిచి పాయసం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని గార్లఒడ్డు, తిమ్మారావుపేట, రాయమాదారం, రేపల్లెవాడ, బురద రాఘవాపురం, ఏన్కూరు తదితర గ్రామాలలో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పర్వదిన వేడుకలకు వివిధ పార్టీల నాయకులు హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నేతలు





**కూకట్‌పల్లి, మార్చి 31, (నవభూమి ప్రతినిధి) :** ముస్లీంల పవిత్ర పండుగ రంజాన్ పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో మూసాపేట చున్ను పాషా, అల్లపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, ఓబీసీ సెల్ చైర్మన్ తూము వినయ్, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, సుంకన్న, దేవ సహాయం రవి, మస్తాన్ రెడ్డి, బాలరాజు, నరసింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్, శేఖర్, కొమ్ము బాబురావు, శ్రీధర్ చారి, రామకృష్ణ రెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, మార్చి31,(నవభూమి న్యూస్):** రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కైలాసగిరి నివాసి నిసార్ అహ్మద్ గోరి ఇంటికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగను జరుపుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, హరినాథ్ రెడ్డి, నవీన్ గౌడ్, భూపాల్ గౌడ్, అమరేందర్ రెడ్డి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**నవభూమి/కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్లో రంజాన్ పర్వదినం సందర్భంగా పలువురు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రావుల శేషగిరి యువసేన సభ్యులు తదితర బిజెపి నాయకులు



### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన

# కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, మార్చి 31, (నవభూమి ప్రతినిధి) :** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా బండి రమేష్ పలు ప్రాంతాలలో ముస్లిం సోదరులు కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. వై .సలీం యూత్ కాంగ్రెస్ మూసాపేట్, ఎండి బషీర్ హబీబ్ నగర్, సయ్యద్ చున్ను పాష మూసాపేట్, మోయునుద్దిన్ డివిజన్ ప్రెసిడెంట్ అల్లాపూర్, ఎండి షఫీ సఫ్దర్ నగర్, ఎండి వాజిద్ పాషా నివాసాలకు కాంగ్రెస్ నేతలతో కలిసి బండి రమేష్ వెళ్లి వారికి అభినందనలు తెలియజేశారు. వారిచ్చిన ఆదిత్యం తీసుకున్నారు. కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, ప్రతాప్ రెడ్డి, సతీష్ గౌడ్, కృష్ణ రాజ్పూత్, యుగేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ రోజు విందులో పాల్గొన్న కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ – మార్చి 31(నవభూమి ప్రతినిధి)** టీటీనియోజకవర్గం రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ ఎండీ అమీర్ సుల్తాన్ మీర్జా తన నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ సందర్భంగా హన్మంతన్న డివిజన్ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 128చింతన్ డివిజన్ అధ్యక్షులు పండరి రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు, కోలన్ జీవం రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన.. టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులుసొంటిరెడ్పున్నారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారితో కలిసి విందు లో పాల్గొనడం జరిగినది. వారితో కలిసి విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని



తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్ , దండే రాజు, మరలింగ , పవన్ , మహేష్ గౌడ్ , సుధాకర్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

- బాలానగర్ డిసిపి సురేష్ కుమార్
- హైదర్‌నగర్‌లోని ఈద్గాలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు





**కూకట్‌పల్లి, మార్చి 31, (నవభూమి ప్రతినిధి) :** రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని బాలానగర్ డిసిపి సురేష్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హైదర్ నగర్ లోని ఈద్గాలో వందల సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఒకరికొకరు అల్లాయ్ బలాయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి సురేష్, ఏసిపి శ్రీనివాసరావు, స్థానిక కెపిహెచ్ బీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ మన్యం, పోలీస్ సిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం ఈద్ కి నమాజ్ చేసుకోవడానికి వీలుగా టెంట్, పిఏ సిస్టం, జనరేటర్, కార్పెట్స్ ఏర్పాటు చేసిన కూకట్ పల్లి ఎమ్మెల్యే, శేర్లింగంపల్లి బీఆర్ఎస్ ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు కి, కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ లకు ముస్లీం సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సిందం శ్రీకాంత్, మహమ్మద్ కలీం, నరేందర్ రెడ్డి, మొహమ్మద్ హుస్సేన్, రఘు, రామ్ చందర్, పీరయ్య, మజీద్ కమిటీ నాయకులు షరీఫ్, హమీద్, ఎంఎ .ఖదీర్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు

## కామేపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**కామేపల్లి, నవభూమి :** కామేపల్లి మండలంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నెలవంక దర్శనంతో 30రోజుల ఉపవాసాలు పూర్తి చేసుకున్న సోదరులు షవ్వాల్ నెలవంక దర్శనంతో ఆనందోత్సాహంతో పండుగను జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఒకరికి మరొక రు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రత్యేక వంట కమైన సేమియా వంటకాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేశారు.మండల పరిధిలోని కామేపల్లి, ఊటుకూరు,ము చ్చర్ల, జాస్తిపల్లి, గోవింద్రాల, పండితాపురం, మద్దులపల్లి, పాతలింగాల, కొత్తలింగాల, పొన్నెకల్లు, కెప్టెన్ బంజర, తాళ్ళగూడెం, గోవింద్రాల బంజర, పింజరమడుగు, నెమలిపురి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద నమాజ్ను ఆచరిం చారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరు లు షేర్ ఇబ్రహీం, షేక్ సలీం, తాజుద్దీన్, ఎస్డి రహీమ్, ఖలీల్,సంషుద్దీన్, భాష, పెంటు సాహెబ్, షేక్ ఖజా,నాగుల్ మీరా,ఖాసీం, ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారితో కలిసి విందు లో పాల్గొనడం జరిగినది.లి వారితో కలిసి విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్ , దండే రాజు, మరలింగ , పవన్ , మహేష్ గౌడ్ , సుధాకర్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో అదనంగా.57-20,రూ 2,84 కోట్ల రూపాయల పన్నుల వసూల్

**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** సర్కిల్-25, %+వీజ%, పన్ను వసూళ్ల వివరాలు గత సంవత్సరం వసూళ్లు (2023-24) : రూ. 51.61 కోట్లు 2024-25 సంవత్సరానికి కమిషనర్ నిర్ణయించిన లక్ష్యం : రూ. 54.36 కోట్లు 2024-25 సంవత్సరానికి 31.03.25 (సాయంత్రం 7 గంటలకు) నాటికి వసూలు చేసిన పన్ను : రూ. 57.20 కోట్లు అదనపు వసూళ్లు : రూ. 2.84 కోట్లు

## రంజాన్ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు



**నవభూమి ప్రతినిధి/కుత్బుల్లాపూర్,** రంజాన్ పర్వదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ముస్లిం సోదరుల నివాసంలో రంజాన్ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ,

## రామరాజునగర్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** ఉగాది వేడుకల్లో భాగంగా ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ రామరాజు నగర్ లో నిర్వహించిన “విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలకు” బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రకృతి తనను తను మార్చుకుంటూ, జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ నూతన ఉత్తేజంతో మనం ముందుకు సాగాలని సూచించేదే ఉగాది పండుగ అని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి నన్ను మూడుసార్లు గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించిన రామరాజు నగర్ కాలనీ వాసులకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, బాల మల్లేష్, రామరాజు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ఉపాధ్యక్షులు దయానంద్ రెడ్డి, కార్యదర్శి అమ్మి రెడ్డి, అలాగే ఎమ్మెల్యే గారితో పాటుగా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, వేణు యాదవ్, పాల్గొన్నారు

# కంచ గచ్చిబౌలి భూముల వేలం తక్షణమే రద్దు చేయాలి

- జేయస్టీయుహెచ్ జేఏసీ బొట్ల బిక్షపతి
- హైదరాబాద్ కూడా ఢిల్లీలా తీవ్ర కాలుష్య భూతంగా మారే ప్రమాదం ఉంది
- భవిష్యత్ తరాలకు పచ్చదనం అందించాలంటే ఈ భూములను అభివృద్ధి పేరిట విక్రయించడం మానుకోవాలి

**కూకట్‌పల్లి, మార్చి 31, నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని జేయస్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి డిమాండ్ చేశారు. వేలం ప్రక్రియను వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘాల సభ్యుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ భూములు అనేక వృక్షజాతులు, పక్షిజాతులతో సహజసిద్ధమైన జీవవైవిధ్యాన్ని కలిగి ఉన్నాయని,



వాటిని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బొట్ల బిక్షపతి అన్నారు. నగర పరిసర ప్రాంతాల్లో వృక్ష సంపద ఉండటం గాలి కాలుష్యాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వీటిని కాపాడకుంటే హైదరాబాద్ కూడా ఢిల్లీలా తీవ్ర కాలుష్య భూతంగా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. వేలం రద్దు కోసం వివిధ విద్యార్థి సంఘాలు, పర్యావరణ పరిరక్షణ సంస్థలు నిరసనలు చేపడుతున్నాయని, ప్రభుత్వం వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోవాలని జేయస్టీయుహెచ్ జేఏసీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని బొట్ల బిక్షపతి స్పష్టం చేశారు. భూముల రక్షణ కోసం అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థి సంఘాలు, పర్యావరణ వేత్తలు, సామాజిక కార్యకర్తలు కలిసి ప్రజల మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, భవిష్యత్ తరాలకు పచ్చదనం అందించాలంటే ఈ భూములను అభివృద్ధి పేరిట విక్రయించడం పాలకులకు తగదని పేర్కొన్నారు. ఈ ప్రదేశాన్ని పర్యావరణ అనుకూల పార్క్‌గా మారుస్తే నగర వాతావరణానికి మేలు జరిగే అవకాశం ఉందన్నారు.

# పవిత్ర రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు

- 124 డివిజన్ యల్లమ్మబండలోని ఈద్గా మైదానంలో ఈద్ నమాజ్ ప్రార్థనలు
- ముస్లిం సోదర సోదరీమణులు తమ జీవితాల్లో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలి





**కూకట్‌పల్లి, మార్చి 31, నవభూమి ప్రతినిధి:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు 124 డివిజన్ యల్లమ్మబండలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ఈద్ నమాజ్ ప్రార్థనల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఆయన, రంజాన్ పవిత్రత, ఉపవాస దీక్షల గొప్పతనాన్ని కొనియాడారు. అనంతరం మాట్లాడిన ఎర్రబెల్లి సతీష్ రావు, ఈ రంజాన్ మాసాన్ని భక్తి, శ్రద్ధ, ఉపవాస దీక్షలతో పూర్తి చేసిన ముస్లిం సోదర సోదరీమణులు తమ జీవితాల్లో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు. ఈ పవిత్ర సందర్భంలో అందరికీ ప్రత్యేకమైన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఈ వేడుకలో ఈద్గా ప్రెసిడెంట్ సమ్మాద్, సెక్రటరీ షోకత్ అలీ మున్నా, కాజ మియా, షేక్ కాజా, ఎండీ గౌస్, షఫీ, ఇస్మాయిల్ తదితర మత పెద్దలు, మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈ ప్రాంతంలో ముస్లిం సోదరులు ఉల్లాసంగా జరుపుకున్నారు. నమాజ్ అనంతరం ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు అందించుకున్నారు

# ప్రశాంతంగా ముగిసిన రంజాన్ ప్రార్థనలు





**జవహర్ నగర్, మార్చి31,(నవభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కాప్రా మండలం జవహర్ నగర్ పరిధిలోగల ఆయా ఈద్గాలలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించినారు. సోమవారం వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గాలో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీలో గల నయా ఈదుగాలో సయ్యద్ ముబాషీర్ అలియాస్ అబ్బు, ఫయాజ్ ఖాన్, సయ్యద్, ఎండి మౌలానా ఖాద్రి, ఎండి అక్తర్, మున్ను, అంబేద్కర్ నగర్ ఈద్గా లో ఎండి ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, మల్కారం ఈద్గా లో ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గా లో ఎండి కరమంఖాన్ , అరుంధతి నగర్ ఈద్గా లో షేక్ సుల్తాన్, వైయస్సార్ నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గా లో ఎండి జావిద్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ప్రార్థన జరిగాయి. దేవుడి ఆజ్ఞలను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లాహుతాల అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు. అదేవిధంగా ఈ రోజు జరిగిన ప్రార్థన కార్యక్రమాలలో ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థన ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఎం డి పాషామియా, టీ. కాలేష సోమవారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరికీ ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

# డా.కోట నీలిమ ఆధ్వర్యంలో ఘనంగా “జై బాపు, జై భీమ్, జై సంవిధాన్” అభియాన్ సమావేశం



**హైదరాబాద్ 31 మార్చి నవభూమి ప్రతినిది:** అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు సనత్ నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్ పెట్‌లో సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ ఆదేశాల మేరకు “జై బాపు జై భీమ్, జై సంవిధాన్” అభియాన్ సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ, పందు గౌడ్, జి.ఎల్. రమేష్, మల్లం రమేష్, అనిత, పల్లె గజానంద్, శ్రవణ్ కుమార్, మహేష్, జగదీష్, రాజశేఖర్, మధు, కొండల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతీ పౌరుడు ముందుకు రావలసిన అవసరాన్ని వివరించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ విలువలను కాపాడాలని, సామాజిక న్యాయం, సమానత్వం, మౌలిక హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరై సంఘీభావం తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో “జై బాపు జై భీమ్, జై సంవిధాన్” అభియాన్ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమావేశం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుక





**కుత్బుల్లాపూర్ -మార్చి31:(నవభూమి ప్రతినిధి)** డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పచ్చడ పంపిణీ - పంచాంగ శ్రవణం కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ జ్యోతిష్యం, పంచాంగం అనేది మన భారతీయ సనాతన నిధి అని, పంచాంగం అనేది చెడును హెచ్చరిస్తూ మంచి వైపు నడిపే మార్గమన్నారు. అనంతరం ఎమ్మెల్యే షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

■ ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** యుగానికే ఆది దినంగా పరిగణిస్తూ. ప్రకృతిలో వచ్చే మార్పులకు శుభ సూచకంగా జరుపుకునే ఉగాది పర్వదినము సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్టు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ తెలియజేశారు. సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లూయిస్ బ్రెయిలీ భవన్లో ఉగాది రోజున సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరారు. సూరారం సిఐ భరత్ కుమార్, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ లు మాట్లాడుతూ గతమెంతో ఘనమనీ, భవిష్యత్ ఇంకా బాగుంటుందని భావిస్తూ విశ్వావసులో ముందుకు సాగిలని పేర్కొన్నారుమాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందదాయకమని, సంఘం స్థాపించిన అనతి కాలంలోనే చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పంచాంగం ఒక సూచిక లాంటిదని, దానిలోని అంతర్యం గ్రహించి తదనుగుణంగా నడుచుకుంటే అంతా సుఖమయమవుతుందని సూచించారు. వేద పండితులు చక్రధారి శ్రీరామ శర్మ పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా తిథి వార నక్షత్ర యోగ కరణాలనే పంచాంగాలు అంటారని, తిథి సంపదలను, వారం ఆయుష్యను, నక్షత్రం పాప హరణ, యోగం రోగనివారణ. కరణం విజయాన్ని సూచిస్తుందని శ్రీరామ శర్మ సూచించారు. ఈ సంవత్సరం నవనాయకులలో సూర్యుడు రాజైనందున ప్రతిరోజూ సూర్యనమస్కారాలు చేసుకుంటే ఎలాంటి ఆపదలు సంభవించవని అన్నారు. ఈ సందర్భంగా ఏసిపి దంపతులతో పాటు సిఐ లు భరత్ కుమార్, గడ్డం మల్లేష్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డిసబుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, జై శ్రీరామ్ నగర్ కాలని అధ్యక్షుడు చంద్రశేఖర్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణు ముదిరాజ్ లను సంఘం సభ్యులు శాలువాలు, వేదాశీర్వచనాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం మహిళా విభాగం ఆలపించిన లలిత సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా, భక్తి గీతాలు అందరిని అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు సర్వేపల్లి రమేష్ కుమార్, సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, సుబ్బలక్ష్మి సంజీవరావు, గీతా శ్రీధరాచార్యులు, రంగారావు, హైమ శివభాస్కర్, రాజీ ఫణింద్ర, మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, సూర్యసుందరి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సిఆర్ ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవం

■ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 31 మార్చి-** మన్సూరాబాద్ డివిజన్, సి ఆర్ ఎన్ క్లేవ్ కాలనీలో 22.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని కాలనీ వాసులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...దశలవారీగా డివిజన్లో ప్రజా అవసరాల దృష్ట్యా నిర్దిష్టమైన ప్రణాళికలతో అభివృద్ధి పనులు రాజకీయాలకు అతీతంగా చేయడం జరుగుతుందని తెలిపారు. కాలనీ వాసులు సంక్షేమ భవనాన్ని తమ సొంత ఇంటిలా భావించి పూజలతో, సన్నాయి మేళంతో ఘనంగా గృహప్రవేశం చేయడం వారిని అభినందించారు. అనంతరం కాలనీ వాసులు తమ సొంత నిధులతో కాలనీ కమాన్ ను నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిక్షం రెడ్డి, రవీందర్ రావు, నరసింహారెడ్డి, రాజేందర్ రావు, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, లింగారెడ్డి, భాస్కర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్, బీమనపల్లి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు నాయకురాలి మృతి





**చర్ల మార్చి 31 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ చత్తీస్ గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించారు. ఎన్ కౌంటర్ మృతురాలి గుర్తింపు ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు. దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో మృతిచెందిన మహిళా మావోయిస్టు గుర్తింపు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. చైతుది వరంగల్ జిల్లా కడవెండి గ్రామం ఆమె 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు. మృతురాలి స్వస్థలం వరంగల్ జిల్లా కడవెండి నివాసి. ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తింపు. ఎల్.ఎల్.బి చదివిన తిరుపతి లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, అటు మహిళా సంఘం లో పనిచేస్తూ అప్పటి, ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక అలియాస్ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లినట్టు తలనంతరం ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుందని, ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి ఎన్కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరీనీగా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లిన రేణుక తండ్రి సోమయ్య ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు. ఒక సోదరుడు గుమ్మడి వెల్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్, పూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బి బి సి(తెలుగు) లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసే అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయినట్లు తెలిసిందికడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం విప్లవాల ఖల్లా గా పేరుంది.

## నిజాంపేట్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు







**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ గార్ల ఆహ్వానం మేరకు ప్రత్యక పార్ధనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి , కోలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రంజాన్ శుభాకాంక్షలు



**నవభూమి/కుత్బుల్లాపూర్** రంజాన్ పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో పలువురు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,

## రంజాన్ ఈద్గా జరిగిన ప్రార్ధనలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బి శ్రీనివాస్ రెడ్డి తో పాటు, కాంగ్రెస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** రంజాన్ పర్వదిన సందర్భంగా డిపోచంపల్లి గ్రామంలో ఉన్నటువంటి ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో పాటు ప్రార్ధనలో పాల్గొని రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈకార్యక్రమంలో నాతో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిషోర్ రెడ్డి కాంగ్రెస్ మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ మరియు మిర్జాబా యి హాజీ భాయ్ సైఫ్ బాయ్ కోల నాగరాజు ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది



# లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని

## లంబాడి జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్ డిమాండ్

**హైదరాబాద్ ,ప్రతినిధి (నవభూమి ప్రతినిధి)ఏప్రిల్ 2:** సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని ఏ ఐసీసీ అధ్యక్షులు కర్గే, రాహుల్ గాంధీ కి, సోనియా గాంధీకి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు సమాజంలో 40 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు ప్రాతినిధ్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని కోరారు లంబాడ సంఘం నేత వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలకు రాజకీయంగా మంత్రి పదవి అప్పగించాలని డిమాండ్ చేశారు లంబాడీల కోసం ఇందిరా గాంధీ కృషి చేశారని ఆయన గుర్తు చేశారు రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి లంబడి ల కృషి ఎనలేనిదని ఆయన తెలియజేశారు జేఏసీ నేత అశోక్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు 4 ఎమ్మెల్యేలు గెలిచిన వారిలో ఒకరికైనా మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నారాయణ నాయక్ మాట్లాడుతూ లంబాడీల్లో ఒకరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు లంబాడీలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న లంబాడీలను కాపాడుకోవాలని ఆయన కోరారు లచ్చిరం నాయక్ మాట్లాడుతూ లంబాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు లక్ష్మీపతి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం లంబాడీలను గుర్తించాలని కోరారు మంత్రివర్గంలో తప్పకుండా లంబాడీలకు స్థానం కల్పించాలని ఆయన కోరారు సందర్భంగా తంబాడీలు ప్లే కార్డులు ప్రదర్శన చేశారు

# శరీర అవయదాన ఉద్యమం

■ **శరీర అవయదాన ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో చైర్పర్సన్ డాక్టర్ గూడూరు సీత మహాలక్ష్మి**

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మార్చ్ 31:** పది డిమాండ్స్ వారు ముందు పెట్టడం జరిగింది అందులో ప్రధానమైన అవయదాన్ దాత అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించడానికి ప్రభుత్వ జీవో విడుదల చేయడం కోరడం జరిగిందని,దానికి ప్రభుత్వం జీవో కూడా విడుదల చేశారని మంత్రి ఆహ్వానించారని స్పెక్ట్ చైర్ పర్సన్ గూడూర్ సీత మహాలక్ష్మి చెప్పారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో ప్రభుత్వం మెడికల్ కాలేజీలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించామని ఆమె తెలిపారు శరీర అవయధాతల సంఘం మహాసభలను కూడా విజయవంతంగా నిర్వహించామని ఆమె వివరించారు తుమ్మల పల్లి కళాక్షేత్రంలో కాస్టమ్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా అభయ దాన పత్ర పత్రాలను సమర్పించడం జరిగిందని ఆమె తెలియజేశారు సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించామని ఆమె తెలిపారు శరీర అవధానం అంశంపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు ఒక మనిషికి ఉండే అవయాల్లో ఎన్ని అవయాలు ఎంతమందికి ఎలా దానం చేయవచ్చు అని ఆమె వివరించారు ఈ సందర్భంగా జీవోను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో సలహా సంఘం సభ్యులు చంద్రశేఖర్ మృత్యుంజయరావు జయం సెక్రటరీ రజిని, ఉపాధ్యక్షురాలు చాపరాల ఇందిరా, కవిత, శ్రీను తదితరులు పాల్గొని ప్రసంగించారు

# వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

■ **మాజీ సర్పంచ్ గుర్గ కుమార్ యాదవ్**





**శామీర్‌పేట, మార్చి 31 (నవభూమి ప్రతినిధి) :** వేసవిలో చదివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అలియాబాద్ మాజీ సర్పంచ్ గుర్గ కుమార్ యాదవ్ అన్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తాలో శ్రీరామ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు రాద్దీగా ఉండే చౌరస్తా వద్ద ప్రయాణికులు, వాహనదారులు, పాలచరుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసి వారి దాహార్తి తీర్చడం మానవత్వాన్ని చాటుకోవడమే అని అన్నారు. యువజన సంఘాలు, యూనియన్లు, సామాజిక సేవా సంఘాలు, దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, నాయకులు కంటం కృష్ణారెడ్డి, గాదె వెంకటేష్, ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు తాడం యాదయ్య, జగదీష్, నరేష్, మున్నా, రామ్ రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**బూర్గంపాడు ఏప్రిల్ 1 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రాచీన కొమ్మూరు ఈద్గా నందు ముస్లిం సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్-ల్-ఫితర్ నమాజును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ రంజాన్ నెలలో ఖురాన్ గ్రంథం ఆవిష్కరించిందని, ఈనెల 1000 నెలల్లో చేసుకున్న పుణ్యాలతో సమానమని, అతి పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులందరూ అత్యంత కఠోరమైన ఉపవాస దీక్ష చేసి తమ పాపాల నుండి విముక్తి కొరకు ఆ అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అందులో భాగంగా నమాజు, రోజా,ఫిత్రా, జకాత్, మరియు వీరి వీరి గా దానధర్మాలు చేయాలని, పరమత సహనాన్ని పెంపొందించాలని, ఎదుటివారితో సోదర భావంతో మెలగాలని, వారిపై జాలి, కరుణ, దయ,



చూపించాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# శ్రీసీతారామచంద్రస్వామి నుంచి దర్శి ఉంచుకున్న కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, కుమార్ యాదవ్, 11వ డివిజన్ అధ్యక్షుడు ఏలూరు సత్య (నాని), ప్రేమ్ కుమార్, శివ నాగరాజు యాదవ్, బిక్షపతి, చిరంజీవి, సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రంజాన్ జరిగిన ప్రార్ధనలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్ధన లో పాల్గొన్న సురేష్ రెడ్డిసుభాష్ నగర్ డివిజన్ పరిధిలో సూరారం కాలనీ అరవై గజలలో మ మస్జీద్ లో స్థానికులతో కలిసి ప్రత్యేక ప్రార్ధన లలో పాల్గొనిముస్లింలందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు డివిజన్ లలో గల ప్రతి కాలనీ లో ముస్లింలు పవిత్రంగా జరుపుకొంటారు అని అన్నారు. రంజాన్ పండుగ 'మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రమదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని అన్నారు. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు, ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు అని అన్నారు. భగవంతుణ్ణి భక్తి శ్రద్దలతో కొలిస్తే, ప్రార్థిస్తే అన్ని బాగుంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ ప్రార్ధన లో ముస్లిం పెద్దలు, మస్జీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దేశంలో ప్రతి పౌరుడికి హక్కులు కల్పించిన నాయకుడు

# విశ్వ రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ సంగం
- మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షుడు పోతురాజు శ్రీనివాస్









**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 31 :** దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన నాయకుడు విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పోతురాజు శ్రీనివాస్ చెప్పారు . ఆదివారం మచ్చ బొల్లారం133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రేట్స్ వారి ఆధ్వర్యంలో 62 వ భారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన నాయకుడు అంబేద్కర్ అని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి సామాజిక సేవ కోసం కృషి చేయాలని చెప్పారు . కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వాది జేబీఎస్ సలహాదారులు జిపి శ్యామ్ రావు **దారుపల్లి సర్వేష్** మహనీయులకు పూలమాల అలంకరణ చేయగా. దళిత రత్న పోతరాజు శ్రీనివాస్ జె బి ఎస్ ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహ.కోశాధికారి మేకల రమేష్. బత్తుల దుర్గాదాస్. పి ఎస్ దత్తా స్వరూప్ .శ్రీమతి జయమ్మ. మొదలగు వారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు.

**యాప్రాల్లో 66 వారం జ్ఞానమాలు**

ఆదివారము తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 66వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో దళిత రత్న స్టీరింగ్ కమిటీ మెంబర్ ఎర్రోళ్ల నర్సింగ్ రావు మాజీ సెక్రటరీ, స్టీరింగ్ కమిటీ సభ్యులు బుర్కా కృష్ణ ,సభ్యులు ఎం.యాదగిరి డివై కృష్ణ, ఆలూరి రామచందర్ ట్రెజరర్ కే బాలయ్య, ఏ మాణిక్ రాజ్ రాచ రవి ఎం నర్సింగరావు, గాలం కృష్ణ , కాపుక గోపాలు,వై భాస్కరరావు, వై మహేష్ కుమార్, గాలం శ్రీలత, జై జై నగర్ కాలనీ మహిళా నాయకులు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

**ఆనంద్ బాగ్ లో 185 వ వారం జ్ఞానమాల**

మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో 185వ వారం జ్ఞానముల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సంస్థ సభ్యులు దుర్గ ప్రసాద్ రావు, ప్రముఖ న్యాయవాది వెంకటరావు ,కొలిపాక ప్రసాద్, కొలిపాక రామ్మోహన్, శేఖర్ పరమేష్లు పాల్గొన్నారు

**లోతు కుంటలో 108 జ్ఞానమాల ప్రముఖులకు సన్మానం**

అల్వాల్ కంటోన్మెంట్ సరిహద్దులోని లోతుకుంట లోని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 108 వ జ్ఞానముల కార్యక్రమాన్ని జ్ఞానమాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండారు రాజు రాజు దళిత జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నేషనల్ ఎస్సీ



ఎస్టీ ఫెడరేషన్ జిహెచ్ఎంసి హైదరాబాద్ జిల్లా ఉప అధ్యక్షురాలిగా ఎంపికైన కే ఏ లక్ష్మి లను జ్ఞానమాల కమిటీ సభ్యులు సన్మానించారు .

## పోషకాహారం అందించే

# సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్ప నిర్ణయం

- కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి
- సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు అవగాహన కల్పించాలని పిలుపు
- నెలకు 6 కిలోల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం

**కూకట్పల్లి, మార్చి 31, నవభూమి ప్రతినిధి :** పోషకాహారం అందించే సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్ప నిర్ణయమని కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు దొడ్డు బియ్యం బదులు అధిక నాణ్యత గల సన్న బియ్యం అందజేసే పథకం ను ఉగాది పండుగ రోజు, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భాన్ని



పురస్కరించుకొని శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉండి పథక వివరాలను లబ్ధిదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సన్న బియ్యం పథకం ద్వారా ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే మరో కీలక అడుగు వేసిందన్నారు.పేదోళ్ల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పేదల కోసం, వారి ఆరోగ్య భద్రత కోసం రూపొందించిన ఈ పథకం ప్రజలకు పెద్ద వరంగా మారనుందన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం మిల్లర్ల మాఫియాలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉండగా, ఈ సన్న బియ్యం పథకం ద్వారా పేదలకు పోషకాహారం అందుబాటులోకి రానుందని తెలిపారు. ప్రతి కుటుంబ సభ్యుడికి నెలకు 6 కిలోల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరానుందన్నారు. పేదలు కూడా శ్రీమంతుల వంటకాలతో ఆరోగ్యకరమైన ఆహారం తినగలగాలి అనే లక్ష్యంతో పథకం రూపొందించారన్నారు.

## కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డిని కలిసిన రజక దోబీ మహా సంఘాలు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నవ్య అఖీల



**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ పి నవ్య అఖిల భారతీయ రజక ధోబి మహా సంఘ రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు గానియమితురాలైనందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కె ఎస్ ఆర్ దీవించి శాలువాతో సత్కరించి అభినందించి ఇంకా అభివృద్ధిలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేయడం జరిగింది. ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్యాదవ్,అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా, ప్రేమ్ కుమార్, బాలకృష్ణ, రమణ బాబు, బిక్షపతి, చిరంజీవి, గిరీష్ కుమార్, సరిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు





**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ గార్ల ఆహ్వానం మేరకు ప్రత్యక పార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో కొలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె ఎస్ ఆర్ అభిమాను పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకై తుమ్మలకు వినతి

**జూలూరుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు చేయాలని కోరుతూ మండల గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ,చేనేత మార్కెటింగ్ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరావు కు వినతి పత్రం సమర్పించారు. ఆదివారం మంత్రి తుమ్మల స్వగ్రామం గండుగుల పల్లి లో ఆయనను కలసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి వర్యులు త్వరలోనే మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమం లో నాయకులు భానోత్ ధర్మ, గుగులోత్ కేశవ్,లకావత్ నాగేశ్వరావు,భానోత్ మధు,భూక్యా శివ,భూక్యా శంకర్,పత్తి ట్రేడర్ బానోత్ నాగేశ్వరావు,హమాలీ మేస్త్రి లు గత్తం బాబురావు, వల్లమల్ల చంద్రయ్య,ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు

## డాల్ఫిన్ ఇండోర్ ఈత కొలను ప్రారంభోత్సవం

■ ముఖ్యఅతిథి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి, 31 మార్చి-** హయత్ నగర్ కుంట్లూర్ రోడ్ మదర్ డైరీ సమీపంలో కొలను శివారెడ్డి నగర్ రోడ్ నెంబర్ 3 లో డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగినది. ఈ ప్రారంభోత్సవానికి, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరేందర్ రెడ్డి, మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్,, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేశారు అని నిర్వాహకులు, సామ మహేందర్ రెడ్డి, వి ప్రకాష్ రెడ్డి తెలియజేశారు, స్విమ్మింగ్ పూల్ ప్రత్యేకతలు, ఉదయం 6 గంటల నుండి, రాత్రి 8 గంటల వరకు ప్రతిరోజు ఉంటుంది, స్విమ్మింగ్ ఒక గంటకు 150 రూపాయలు మాత్రమే, మంత్లీ కార్డు అవకాశం కూడా కల్పించాము, ట్రైనర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడు, ఈ ప్రాంత ప్రజలు ఇంత చక్కటి వసతులతో నిర్మాణం చేసిన స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకోవాలని, కోరుచున్నాము,, చిన్నపిల్లలకు, పెద్దలకు, అందుబాటులో, నిర్మాణం చేశాము,



ఈ కార్యక్రమానికి, హాజరైన కమిటీ సభ్యులు, అధ్యక్షులు కోలన్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, దేవేందర్ రెడ్డి, నరసింహులు, ప్రధాన కార్యదర్శి, జి శ్రీనివాసరావు, కార్యదర్శి, సిహెచ్ మహేష్, సహాయ కార్యదర్శి, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అయితే రాజు రాజు కోశాధికారి, బి చంద్రయ్య, లీగల్ అడ్వైజర్, ఏ శివ నాయక్, కార్యవర్గ సభ్యులు, ఎస్ నాగభూషణం, ఎస్ వెంకట్ రెడ్డి, వి కేశవరెడ్డి, శ్రీనివాస్, యాకూబ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఎస్ వెంకటేష్, సురేందర్ రెడ్డి, ఏ లింగరాజు, సిహెచ్ నరసింహారావు, కాలనీ ప్రజలు బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు

## రమజాన్ పవిత్రతను ఘనంగా జరుపుకున్న
## లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ కుటుంబం









**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మార్చ్ 31:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ కుటుంబం రమజాన్ పండుగను సంతోషంగా, ఐక్యతతో జరుపుకుంది. ఈ సందర్భంగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ ,ఎన్విరాంమెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారుడు డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు స్వయంగా మా తల్లిదండ్రుల ఇంటికి వచ్చి వారిని రమజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ప్రత్యేకమైన క్షణంగా మారింది. ఈ వేడుకలో ఏ ఓ స్వాతి రెడ్,డి (%ఖీశీబఅస్త్రఅశీఖ్శ్రీముతీశ్రీఎ్రాతీశీస్త్రతీఖుఎ ×అఎ్ష్ఖుతీస్త్రవ%), బజాజ్ వైస్ ప్రిన్సిపల్ మాధవి సంగీ గారు కూడా పాల్గొని తమ మద్దతును అందించారు. ఈ పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన సిబ్బంది కలిసి గుండెల నిండా ఆస్వాదించారు. పిల్లలు, తల్లిదండ్రులు తమ ఇంటికి చైర్మన్ సార్ మరియు ఉపాధ్యాయ బృందం రావడం చూసి ఆశ్చర్యపోయారు. వారి సందర్శన విద్యా సంస్థ మరియు సమాజం మధ్య ఉన్న మానవీయ అనుబంధాన్ని మరింత బలపరిచింది.

రమజాన్ వేడుకలో అపురూప క్షణాలు

వేడుకల్లో భాగంగా అందరూ కలిసి ఇఫ్తార్ చేసి, ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మతసామరస్య భావనను ఉట్టి పడేలా ఈ సందర్భాన్ని స్ఫూర్తిదాయకంగా మలిచారు.

డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ %–

%"విద్య అనేది పాఠశాల గోడల మధ్య పరిమితం కాకూడదు. సమాజం, సంస్కృతి, మత పరిమళాలను అర్థం చేసుకోవడం కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరం. రమజాన్ మానవత్వాన్ని, సేవా దృక్పథాన్ని, కృతజ్ఞతను బోధించే పండుగ. విద్యార్థులు అర్థవంతమైన జీవితాన్ని నిర్మించాలంటే ఇటువంటి విలువలను మనం వారికి నేర్పాలి. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఈ విధంగా విలువాధారిత విద్యను అందించడంలో ముందుంటుంది" అని తెలియజేశారు.

విద్య మరియు సమాజం %–% కలిసికట్టుగా అద్భుతాలను సృష్టిద్దాం!

ఈ వేడుక ద్వారా విద్యార్థులకు మతసామరస్య భావనను, సహనాన్ని, పరస్పర గౌరవాన్ని బోధించగలిగామని మేము గర్వంగా భావిస్తున్నాం. విద్య కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజాన్ని, వివిధ సంస్కృతులను అర్థం చేసుకోవడంలో కూడా సహాయపడాలి.

ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ పవిత్ర రమజాన్ మాసం అందరికీ శాంతి, శ్రేయస్సు, ఆనందం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాం.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి , మార్చి 31, ( నవభూమి ప్రతినిధి) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట్ వాస్తవ్యులు చున్నుపాష ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన రంజాన్ పర్వదిన వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, ఈ రంజాన్ మాసం మొత్తం చేసిన ప్రార్థనలు మీకు అదృష్టాన్ని కలిగించాలని, మీ జీవితంలో ఆనందాన్ని అందించాలని కోరుకుంటూ అందరితో శాంతియుతంగా కలిసి మెలిసి ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలన్నారు. ఈ వేడుకలు పాల్గొన్నటువంటి వారందరినీ ఆత్మీయంగా పలకరించి, ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ని చున్నుపాష సన్మానించి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

# నేడు యాదవ బస్తిలో సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభం

## కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు



**కూకట్‌పల్లి, మార్చి 31, ( నవభూమి ప్రతినిధి) :** రేషన్ షాపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 9:00 గంటలకు మూసాపేట్ లోని యాదవ బస్తి లో నిర్వహించనున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సిబ్బంది సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కె.ప్రమీల, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు ముఖ్య అతిథులుగా హజరు కానున్నట్లు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు,.ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటి చెప్పే పవిత్రమైన పండుగ రంజాన్

**పాల్వంచ మార్చి 31 నవభూమి ప్రతినిధి:** మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటి చెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీ వద్ద గల ఈద్గాలో ప్రార్ధనలు జరిగాయి. అనంతరం ఈద్గా ఎదుట కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్, ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కులమతలకతీతంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు. రంజాన్ పండుగ అందరిలో స్నేహభావాన్నీ పెంపోందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఎసవీఆర్కే ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, దారా చిరంజీవి, బాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, షఫి, సందు ప్రభాకర్ పాల్గొన్నారు

# గురుకుల ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా టాపర్ ఉషోదయ విద్యార్థి





**ఏన్కూరు, నవభూమి, మార్చి 30 :** ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల పాఠశాలల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏనుకూరులోని ఉషోదయ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఆ పాఠశాలలో మొత్తం 63 మంది విద్యార్థులకు గాను 59 మంది అర్హత సాధించినట్లు ఫలితాలు వచ్చాయి. ఆ పాఠశాల నుండి ఎన్ హిమాన్సు అనే విద్యార్థి మంచి ఫలితం సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదటి ర్యాంకు సాధించగా. అదే పాఠశాల నుండి అశ్విత అనే విద్యార్థిని బాలికల విభాగం నుండి జిల్లాలో మూడు స్థానం సాధించింది. దీంతోపాటు ఇటీవల విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాల్లో జస్వంత్ రామ్ అనే విద్యార్థి అర్హత సాధించడం తాజాగా గురుకుల ఫలితాల్లో విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాఠశాల డైరెక్టర్ కడియాల రాధిక, సత్యం,ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఏవో నరసింహారావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్, శారద, ఐశ్వర్య, తేజ, మణి,రాము పాల్గొన్నారు

# గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి



**తల్లాడ, నవభూమి, మార్చి 31:** తల్లాడ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు-విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ప1 ఫలితాలలో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి సుస్మితాను శాలువాలతో సన్మానించారు. సుస్మిత చిన్ననాటి నుంచి కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించింది. ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ వన్ పరీక్ష రాసి మరో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ నాయకులు సరికొండ కస్తూరి రాజ్ ఉన్నారు

# అనుకోని అతిధికి ఆత్మీయ విందు ఇచ్చిన బొమ్మిశెట్టి

**జూలూరుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)** ఆదివారం మండల పరిధిలో వివిధ కార్య క్రమాలతో బిజీ బిజీ గా గడిపిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కార్య క్రమాల అనంతరం భోజన వేళకు మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ సమీపాన గల లక్ష్మీనరసింహ హొటల్ కు భోజనం చేయటానికి విచ్చేశారు. పండుగ పూట అనుకోని అతిధి గా సాక్ష్యాత్తు ఎమ్మెల్యే రాందాస్ హాజరు కావటంతో హొటల్ సిబ్బంది సంబరం తో తన్మయత్వంలో వుండి పోయారు.భోజన పదార్థాలు సపర్యలలో లోటు లేకుండా హొటల్ యజమాని దగ్గరుండి వడ్డించారు. భోజనం చాలా బాగుందని హొటల్ నిర్వాహకులు బొమ్మిశెట్టి నరసింహారావు, సుమలత దంపతులు,కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ఉన్నారు



# రంజాన్ విందులో పాల్గొన్న రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** టీనియోజక వర్గం పరిధిలో గాజులరామారంలో రంజాన్ పండుగ సందర్భంగా డివిజన్ పరిధిలోని మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ డివిజన్ పరిధిలో నవాబు గారి ఇంట్లో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ నరసింహ డిఐ అంజయ్య గారితో కలిసి విందు ఆరగించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి . ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్ హాసన్ ఖాన్ సతీష్ రవికాంత్ ఆంజనేయులు సింగారం మల్లేష్ తారా సింగ్ బాల్ రెడ్డి జగదీశ్వర్ పత్తి శ్రీను గోపాలకృష్ణ రాజేందర్ రెడ్డి లాల్ మహమ్మద్ తిరుపతి యాదవ్ చందు ముదిరాజ్ భరత్ కుమార్ అబ్బు బాయ్ రెహమాన్ రవి మహేష్ శివ నాయక్ భాస్కర్ సంతోష్ జాఫర్ ముస్లిం సోదరులు వివిధ కాలనీల బస్తీల నాయకులు పాల్గొనడం జరిగింది

# ఉగాది పండుగ సందర్భంగా శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - మార్చి 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకొని గుడిలో ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం పార్టీ నాయకులు,ప్రముఖులు శ్రీశైలం గౌడ్ కి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..ఉగాది నూతన విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, యువజన నాయకులు,అభిమానులు, కార్యకర్తలు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు



